



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి - 04 సంచిక - 325 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 6 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-


# తిరుమలలో వీఐపి సంస్కృతి తగ్గాలి



- విఐపిల కోసం అనవసర హడావిడి చేయరాదు
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసరాలు ఉండాలి
- తిరుమల పవిత్రత పెంచి..నమ్మకం కలిగించాలి
- ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలి
- భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళికలు చేయాలి
- కొండల్లో అటవీప్రాంత విస్తీరణం పెరిగేలా చేయండి
- భక్తుల ఫిర్యాదులు, అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- తిరుమల అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష


2లో

**తిరుపతి అక్షర విజేత,**

తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని సీఎం చంద్రబాబు టీటీడీని అదేశించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడే పరిసరాలు ఉండాలి తప్ప ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చంద్రబాబు హితవు పలికారు. తిరమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని గట్టిగా చెప్పారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదన్న చంద్రబాబు.. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ హడావుడిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఈ సూచన చేసినట్టు కనిపిస్తోంది. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవా లని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులను అప్రమత్తం చేశారు చంద్రబాబు. ముందస్తు ప్రణాళికు సిద్ధం చేయాలన్నారు. అటవీ తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### - ఆకట్టుకుంటున్న కళాబృదందాల ప్రదర్శనలు


2

## సిట్ వేయడంపై జగన్ వ్యాఖ్యలు దారుణం

### - మండిపడ్డ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**తిరుపతి అక్షర విజేత,**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు సీబీఐ పర్యవేక్షణలో సిట్ వేయడంపై జగన్ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి మండిపడ్డారు. శనివారం రేణిగుంట ఎయిర్‌పోర్టులో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిట్ అంటే ఎందుకంత భయమని జగన్‌ను ప్రశ్నించారు. సుప్రీం ఆదేశాలను జగన్మోహన్ రెడ్డి స్వాగతిస్తారని భావించామని.. కానీ సిట్ లేదు గిట్ లేదని పలుచన చేయడం ఎంతవరకు సంస్కారమని నిలదీశారు. విచారణలో వాస్తవాలు నిగ్గ 2లో



## సుప్రీం తీర్పు తరవాత కూడా రాజకీయాలా

### చంద్రబాబు తీరుపై మండిపడ్డ జగన్

**తిరుపతి అక్షర విజేత,**

సీఎం చంద్రబాబు వ్యవహార శైలిపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత కూడా చంద్రబాబులో ఏ మార్పు రాలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డూ ప్రసాదంపై రాజకీయాలు చేస్తు న్నారంటూ ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సుప్రీం కోర్టు మొట్టికాయలు వేస్తూ తీర్పు ఇచ్చిన కూడా..


2

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**తిరుపతి అక్షర విజేత,**

తిరుబమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. వరుసగా రెండోరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇకపోతే బ్రహ్మోత్సవాల్లో కళాబృందాల ఆటపాటలు వర్ణనాతీతం. మాడవీధుల్లో వారు స్వామి ఊరేగింపు ముందు చేసే విన్యాసాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. మొదటి రోజైన శుక్రవారం రాత్రి పెద్ద శేష వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. వివిధ ప్రాంతాలకు చెందిన 14 కళాబృందాలలో 410 మంది కళాకారులు ప్రదర్శనలిచ్చారు. ఒరిస్సాకు చెందిన ఒడిస్సీ నృత్యం, తమిళనాడుకు చెందిన లతారవి ఆధ్వర్యంలో మయూర నృత్యం, కేరళ రాష్ట్రానికి చెందిన వీణ బృందం యక్షగానం, కర్నాటక కళా రూపమైన వీరగాశను చేతన్ బృందం అద్భుతంగా ప్రదర్శించారు. శ్రీకాకుళం నుండి శ్రీమతి దుర్గా భవానీ, తిరుమల నుండి శ్రీనివాసులు, రాజమండ్రి నుండి శ్రీసురేష్ బాబు, తిరుపతి బాలమందిర్ విద్యార్థులు కోలాటాలతో మంత్ర ముగ్ధులను చేశారు. హైదరాబాదుకు చెందిన శ్రీమతి లక్ష్మీదేవి బృందం ఒగ్గుడోలుతోను, తిరుపతికి చెందిన డాక్టర్ మురళీకృష్ణ బృందం మోహినీయట్టంతోను, కర్నాటకకు చెందిన శ్రీమతి వనీష బృందం పటకునిత కళా విన్యాసం, శ్రీ రవికుమార్ చిలిపిలి గొంబె నృత్యం, శ్రీ నాగేంద్ర బృందం కంసాలి రూపకంతో తమ అద్భుతమైన ప్రదర్శనలతో భక్తులకు నయనానందాన్ని కలిగించారు. ఇదిలావుంటే తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు వైభవంగా నాంది పలికారు. తొలిరోజు రాత్రి శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి పెద్దశేష వాహనంలో నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. అంతకుముందు ఆలయంలో నిత్యపూజాదికాల అనంతరం ప్రధాన అర్చకులు వరుసగా శ్రీదేవి, భూదేవి, మలయప్ప, ఇతర దేవతలు, కంకణ భట్టాచార్యులైన గోవిందాచార్యులు, టీటీడీ ఈవో శ్యామలరావుకు కంకణ ధారణ చేశారు. మధ్యాహ్నం 3గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామిని బంగారు తిరుచ్చిలో మాడవీధుల్లో ఊరేగించారు. ధ్వజపటాన్ని కూడా ఊరేగిస్తూ బ్రహ్మోత్సవాలకు దేవతలందరికీ ఆహ్వానం పలికారు. సాయంత్రం 5.45- 6గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణ నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీవారికి సిఎం చంద్రబాబు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.

# సిట్ వేయడంపై జగన్ వ్యాఖ్యలు దారుణం

తేలుతాయని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. కాగా... తిరుపతి నుంచి ఢిల్లీకి ఇండిగో విమానాన్ని శనివారం కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. గతంలో దేశంలో 75 విమానాశ్రయాలు ఉండేవని.. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక 156కు పెంచారన్నారు. త్వరలో నెల్లూరు, ఒంగోలు, పుట్టపర్తిలలో స్థలాన్ని పరిశీలించి నూతన ఎయిర్ పోర్ట్‌లకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు పనిచేస్తానని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. తిరుమల లడ్డూ వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై జగన్ నిన్న(శుక్రవారం) మీడియాతో మాట్లాడిన విషయం తెలిసిందే. తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం అయిందనేది అబద్ధం. ఈ విషయం చెప్పడానికి సిట్టూ అవసరం లేదు.. బిట్టూ అవసరం లేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును సుప్రీంకోర్టు ఆక్షేపించింది. ఆయన వేసిన సిట్‌ను రద్దు చేసింది. లడ్డూ వ్యవహారంలో అసలేం జరగలేదని కంటికి క్లియర్‌గా కనిపిస్తోంది. అయినా, ఏదో జరిగిందని వీళ్లంద
రూ ఏదో చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఏమీ జరగలేద ని మేం చెబుతున్నాం. దానికి ఆధారాలూ చూపిస్తున్నాం. అయినా, ఎవరైనా వచ్చి కొత్తగా ఇంకా ఏమి చేస్తారు.రాజకీయ స్వార్థం కోసం వీళ్లు(సిట్ అధికారు లు) ఒక తప్పుడు రిపోర్టు తయారుచేసి, ప్రచారంలో పెడితే వెంకటేశ్వర స్వామికి కోపం వస్తుంది. స్వామికి కోపం వస్తే మామూలుగా ఉండదు. అయితే, ఆయన తన కోపాన్ని చంద్రబాబు, కూటమి నేతలు, ఆయనను సమర్థిస్తూ మాట్లాడేవారిపైనా, అబద్దాలను రెక్కలు కట్టుకుని ప్రచారం చేస్తున్నవారిపైనా మాత్రమే చూపాలని జగన్ పేర్కొన్నారు.

# సుప్రీం తీర్పు తరవాత కూడా రాజకీయాలా

### చంద్రబాబు తీరుపై మండిపడ్డ జగన్

ఆ తీర్పును వక్రీకరిస్తారా? అని ప్రశ్నించారు. తప్పులను సుప్రీంకోర్టు ఎత్తి చూపుతూ మిమ్మల్ని నిలదీస్తే మాకు అక్షింతలు వేసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన సీరియస్ అయ్యారు. ఇక, శుక్రవారం 'ట్విట్టర్'లో టీడీపీ పార్టీ అధికారిక ఖాతాలో చేసిన పోస్ట్ లో తిరుపతి లడ్డూలో జంవుతుల కొవ్వు కలిసిందని చెప్పారని మాజీ సీఎం జగన్ తెలిపారు. తప్పు జరిగిందని తెలిసినా, దేవుడి పట్ల ఇంత దారుణంగా వ్యవహరించినా చంద్రబాబులో కనీస పశ్చాత్తాపం కనిపించడం లేదని విమర్శలు గుప్పించారు.

చంద్రబాబు అబద్ధం మీద అబద్దాలను చెప్పుకుంటూ పోతున్నారని మండిపడ్డారు. ఇక, మనిషి అన్నాక కొద్దిగానైనా దేవుడంటే భయం, భక్తి ఉండాలని అన్నారు. ఇంత దారుణంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యల్ని వక్రీకరణ చేయడం దారుణమని చెప్పుకొచ్చారు.

గౌరవనీయులైన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అనిఇశినిపై తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పటికీ.. లడ్డూ ప్రసాదం విషయాన్ని టీడీపీ ఇంకా రాజకీయం చేస్తూనే ఉందంటూ వైఎస్ జగన్ తీవ్రంగా ఆరోపించారు.

# తిరుమలలో వివిపి సంస్కృతి తగ్గాలి







ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు సూచించారు అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికు రూపొందించాలని అన్నారు. బయోడైవర్సీటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిని ఆదేశించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారన్న చంద్రబాబు...ఎల్లప్పుడూఇది కొనసాగాలని ఆదేశించారు. మరింత మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలన్నారు. అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని సూచించారు. టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్న సీఎం... దేశ విదేశాల నుంచి వచ్చేవారు హ్యాపీగా వెళ్లేలా చూడాలన్నారు. దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదని హెచ్చరించారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలని హితవు పలికారు. తిరుమల పేరు తలిస్తే ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు.ఇదొక ప్రత్యేకమైన క్షేత్రమని... తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సమీక్ష అనంతరం తిరుమలలో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడు, తిరుమల వెంకటేశ్వర స్వామికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హయాంలో తిరుమలలో అన్నదానం ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిత్యం మూడు లక్షల మందికి అన్నదానం చేస్తున్నామని వివరించారు. తిరుమల గిరుల్లో గోవింద నామాలే వినిపించాలని అధికారులకు స్పష్టం చేశారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. తిరుమల కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతిలో ప్రశాతంతకు భంగం కలగకూడదు తేల్చి చెప్పారు.

భక్తుల మనోభావాలకు సంబంధించి ఏ విషయంలోనూ రాజీ పడొద్దని కుండబద్దలు కొట్టారు. తిరుమలలో అందిస్తోన్న సేవలపై భక్తుల నుంచి స్పందన గురించి అధికారులను సీఎం చంద్రబాబు అడిగారు. తిరుమల వచ్చిన ప్రతి భక్తుడి అనుభవాల గురించి అభిప్రాయం చెప్పే అవకాశం కల్పించాలని సూచించారు. భక్తుల సలహాలు, సూచనలతో మరింత మెరుగ్గా సేవలు అందించొచ్చని పేర్కొన్నారు. ఒక్క తిరుమలలోనే కాక మిగతా ఆలయాల్లో కూడా భక్తుల అభిప్రాయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి సూచించారు. తిరుమల లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు అంటున్నారు. ఇది ఇలానే కొనసాగాలి, సేవలు మరింత మెరుగుపడాలని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని కోరారు. ఉత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టు నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలి. నీటి కోసం ముందస్తు ప్రణాళిక చాలా అవసరం. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలి. అటవీ సంరక్షణతో పాటు అడవుల విస్తరణ కోసం వచ్చే ఐదేళ్లకు ప్రణాళికతో పనిచేయాలి. బయోడైవర్సీటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల ఏంటని అధికారులను సీఎం చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

**- ఇప్పటికే వరుస ఎన్‌కౌవంటర్లలో 171 మంది హతం**

**- ప్రత్యేక బలగాలతో గాలింపుతో ఉనికికి సవాల్**

**ఖమ్మం,అక్షర విజేత,**

దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మవోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార్ఖండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ- నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులోని మాడ్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకు న్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబళ్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇనఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబళ్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.

# మత్స్య పరిశ్రమకు ప్రోత్సాహం

**- ఆర్గానిక్ చేపల ఉత్పత్తి పెరగాలి**

**- సహాయ మంత్రి భూపతి శ్రీనివాస వర్మ**

**నెల్లూరు,ఖమ్మం,అక్షర విజేత,**

నగరంలో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని కేంద్ర భారీ పరిశ్రమల, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతి శ్రీనివాస వర్మ ప్రారంభించారు. వీఆర్సీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కేంద్రమంత్రి పరిశీలించి ఆపై నిర్వాహకులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్గానిక్ చేపల పెంపకం అన్ని రకాలుగా మంచిదని తెలిపారు. చేప తినడం వలన అనేక అనారోగ్యలకు మంచిదని.. చేప నూనె అనేక మందులలో వినియోగిస్తారన్నారు. మత్స్యకారులకు ప్రోత్సాహకంగా పీఎం మత్స్య సంపద యోజన ద్వారా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. సోమిరెడ్డి అభ్యర్థనను మత్స్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీలో పరిశ్రమల కోసం ఢిల్లీలో కృషి చేస్తున్నారన్నారు. గత పాలకుల నిర్వాకంతో తరలిపోయిన పరిశ్రమలను వెనక్కు తీసుకొచ్చే కృషి చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు అనుమతులు, భూమి కేటాయింపుల అవసరాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో రొయ్యలు, చేపలు పెంపకానికి పెట్టింది పేరని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

# విద్యార్థుల లక్ష్యాలను ఎంచుకుని, లక్ష్య సాధన దిశ గా పయనించాలి

# కస్పాండెంట్ దొడ్డి గర్ల సువర్ణ రాజు

### భూపతి రాజు విద్యాసంస్థల్లో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ కళాశాలలో శనివారం డిగ్రీ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాలలో జరిగిన సభకు ప్రిన్సిపల్ బిడియన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల కరస్పాండెంట్ చైర్మన్ డి సువర్ణ రాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకుని లక్ష్య సాధన దిశగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థికి పదవతరగతి తరు వాత డిగ్రీ ఎంతో




ప్రాముఖ్యమైనదనీ, ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలు సాధించాలంటే డిగ్రీ చాలా ప్రాముఖ్యమైనదని అన్నారు. అన్ని పోటీ పరీక్షలకు డిగ్రీ అర్హత అని ఆయన తెలియజేశారు.. ప్రతీవిద్యార్థి రోజుకి ఐదు గంటలు పాటు చదువుపై దృష్టి సారించాలనిఅలాగే సాంకేతక పరిజ్ఞానంతో పాటు, ప్రతి పత్రికలపై అవగాహన పెంపొందించుకోవడం వలన విజ్ఞానం పెరుగు తుందని ఆయన అన్నారు,కళాశాల స్థాపించి 30 సంవత్సరాలు అయిందనీ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో బిహెచ్ఎస్సార్ అండ్ వివిఎల్ఎండిగ్రీ, పీజీ కళాశాలకు మంచి పేరుందని ఆయన అన్నారు. ఈప్రతీ విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుకొనిజీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. కళాశాల ఏవోడి. ఆనంద ప్రసాద్



మాట్లాడుతూ... సీనియర్ విద్యార్థులను జూనియర్ విద్యార్థులు మార్మదర్శంకంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రిన్సిపాల్ బిడియన్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో ఎంతో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని వారి సేవలను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు ముఖ్య అతిథి కరస్పాండెంట్ చైర్మన్ డి సువర్ణ రాజుని ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం ప్రియాంక, అధ్యాపకులు పి నాగేశ్వరరావు, ఎస్ వెంకటేష్, కిరణ్ కుమార్, మహీధర్, సరళ, కరిష్మా, కే శ్రీనివాసరావు, సుజిత్,, వై శిరీష, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు



పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసి, పదవి బాధ్యత చేపట్టిన -ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

**అక్షర విజేత కర్నూలు ప్రతినిధి,**

నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి "పదవీ బాధ్యత స్వీకరణ మహోత్సవ కార్యక్రమం"విజయవాడ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి , జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు , ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ హాజరయ్యారు.అదేవిధంగా రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ గా జగదీశ్వరి,రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్గా కమతం కాటమయ్య ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి




నాయకులు, సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ దేవిగా, శాకాంబరీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చిన జగన్మాత....

**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ దుర్గా దేవి ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా మూడవరోజు శ్రీ అన్నపూర్ణాదేవి, శాకాంబరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పంచామృతాభిషేకములు, కుంకుమ పూజల అనంతరము భక్తులకు దర్శనం కల్పించగా వందలాది మంది భక్తులు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కొంతమంది భక్తులు కుంకుమ పూజలు, అభిషేకాలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జయంతి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ.."అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణ వల్లభే జ్ఞాన వైరగ్య సద్ధర్యర్థం. భిక్షాందేహి పార్వతి మాత చ పార్వతి దేవి పితా దేవో మహేశ్వరః బాంధవా: శివ భక్తాచ్చ స్వదేశో భువనత్రయమ్"సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణా దేవిని దర్శించుకుంటే ఆకలి దప్పులు ఉండవని, ప్రాణకోటికి జీవనాధారం అన్నం అందుకే అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపం అంటారని అన్నారు. సాక్షాత్తు పరమేశ్వరుడికే బిక్ష పెట్టిన అన్నపూర్ణాదేవినే పూజిస్తే ధనధాన్యాభివృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతుందని లోకంలో జీవుల ఆకలి తీర్చడం కన్నా మించినది ఇంకేమీ లేదన్నదే ఈ అలంకారం వెనుకున్న ఆంతర్యము అని తెలియజేశారు. సాయంత్రం అన్నపూర్ణ దేవికి హోమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈరోజు మహిళా భక్తులు మీడియాతో మాట్లాడుతూ విజయవాడ కనకదుర్గ అమ్మవారు కాకరాపల్లి లో వేంచేసిన దగ్గర నుండి మా గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుఖసంతోషాలు, ఆయుషు ఆరోగ్యం ఐశ్వర్యాలతో జీవిస్తున్నారని తెలియజేశారు.అలాగే జగన్నాథపురం గ్రామంలో జరిగింది.ఈరోజు కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆలయ కమిటీ చైర్మన్ వాసం నాగేశ్వరరావు, అర్చకులు నాగేశ్వరరావు శర్మ, వాసం పద్మ, వాసం పార్వతీ దుర్గ, వాసం సాయి, లక్ష్మి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





### ప్రజలందరిలో గుండెం ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

## పెరగాలి: ప్రత్తిపాటి

### పురుషోత్తపట్నంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి

**అక్షర విజేత చిలకలూరిపేట**



ప్రజలందరిలో గుండె ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు మాజీ మంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఇవాళ దేశంలో సైలెం ట్ కిల్లర్గా గుండెవ్యాధులు ప్రజల ప్రాణాలు తీసేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఏటా నమోదవుతున్న మరణాల్లో 32శాతం వరకు హృదయసంబంధ సమస్యలతోనే ఉండడం ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం అన్నారు. చిలకలూరిపేట పురుషోత్తపట్నంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఫ్రీ మెడికల్ కేర్, ప్రసిద్ధ మైసూర్ డాక్టర్ హారున్ రషీద్ ఆధ్వర్యంలో గుండె సంబంధిత వ్యాధుల తనిఖీ నిమిత్తం ఈ శిబిరం ఏర్పాటు చేశారు. శనివారం, ఆదివారం వరకు రెండ్రోజులు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుండె సంబంధిత మరణాల్లో చాలవరకు ముందే మేల్కొంటే నివారించవచ్చన్నారు. అందుకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గుండెవ్యాధులతో బాధపడుతున్న వారిని ముందే గుర్తించి అవసరమైన వైద్యం అందించడం ద్వారా ముప్పు నుంచి బయటపడ వచ్చని నిపుణులు కూడా పదేపదే చెబుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే శస్త్రచికిత్సలు అవసరం లేకుండా ఔషధాలతోనే గుండె సంబంధిత వ్యాధులు నివారించేందుకు పురుషోత్తపట్నంలో ఉచితశిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

### సుప్రీంకోర్టు మీదా నమ్మకం, గౌరవం లేని వ్యక్తి

## జగన్ రెడ్డి: ప్రత్తిపాటి

### సాతులూరులో అభివృద్ధి పనులకు ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన, ప్రారంభోత్సవం

**అక్షర విజేత**

దేవుడి మీదే కాదు దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై కూడా నమ్మకం, గౌరవం లేని రీతిలో జగన్ ప్రవర్తిస్తున్న తీరు విచిత్రం ఉందని తప్పుబట్టారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీం కోర్టు స్వతం త్ర దర్యాప్తునకు ఆదేశించి... ఏర్పాటు చేస్తామన్న ప్రత్యేక సిట్పైనా జగన్ రెడ్డి, అతడి బ్లూ మీడి యా, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాలే అందుకు కారణం అన్నారు. సిట్టూ లేదు బిట్టూ లేదంటున్న జగన్ అతడి గ్యాంగ్ విపరీత ధోరణలు చూస్తే లడ్డూ వివాదంపై దర్యాప్తు కూడా తమకే అప్పగిస్తే తప్ప వాళ్లెవ రూ శాంతించేలా లేరంటూ ఎద్దేవా చేశారు. నాదెండ్ల మండలం సాతులూరులో శనివారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో కలసి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రూ.కోటి విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, శివాలయం బజార్, మెయిన్ రోడ్, ఓసీ కాలనీలో సీసీ రహదారులు, మురుగుకాల్వలు, కల్వర్టల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారిద్దరూ అధికారులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన తిరుమల లడ్డూకి వాడే నెయ్యిలో చేసిన అవినీతి అడ్డంగా దొరికిన దొంగలు జగన్ ము ఠా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదంలో ఇప్పటికే జగన్ అన్ని హద్దులు దాటేశారని, చివరకు భారతదేశాన్నే ప్రశ్నించే దుస్సాహసం చేశారన్నారు. రాష్ట్రం, దేశం, న్యాయవ్యవస్థ ఇలా వేటిపైనా నమ్మకం లేని వ్యక్తి అసలు ఇక్కడ ఎందుకు ఉంటున్నారో అర్థం కావడం లేదన్నా రు. తిరుమలకు వెళ్తానని చెప్పి డిక్లరేషన్పై సంతకం చేయాలని ఆగిపోయిన వ్యక్తి ఇంకా ఏ మొహం పెట్టుకుని తిరుమల వివాదంలో తనను తాను సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు.



# దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో చండీ హోమం



**అక్షర విజేత, దేవరపల్లి**
గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో శ్రీశ్రీ శ్రీ రాజరాజేశ్వరి సమేత దుర్గ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో దేవి నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా ఆలయం వద్ద రుద్ర సహిత చండీ హోమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో చండీ ఉపాసకులు వై. సుజన శర్మ బృందంతో 4 హోమ గుండాలు ఏర్పాటుచేసి ఘనంగా నిర్వహించినారు. తొలిత విగ్నేశ్వర పూజతో ప్రారంభమై 13 అధ్యాయాలతో మరియు 13 రకాల చండీ హోమం ద్రవ్యాలతో నిర్వహించి మరియు చండీ హోమం విశిష్టత తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కొయ్యలమూడి చిన్న బాబు సుధారాణి దంపతులు, బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు, మేడికొండ త్రిమూర్తులు దంపతులు, ఈదుపుగంటి శివరాం ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు, గన్నమని సత్య ప్రసాద్ రమాదేవి దంపతులు, తాళ్లూరి శ్రీనివాసరావు దంపతులు, పాలచర్ల సురేంద్ర చౌదరి లీల స్పందన దంపతులు, తదితరులు పీటల మీద కూర్చుని చండీ హోమం కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూచిపూడి రజిని, కోయలమూడి సురేంద్ర, మొక్కపాటి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఎల్లమాటి రామారావు, నల్లమాటి జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి భక్తులు హోమ కార్యక్రమాలు వీక్షించారు అనంతరం భక్తులకు ఆలయ వద్ద తీర్థప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు.

# రామసముద్రం డిప్యూటీ తాసిల్దార్ గా సిహెచ్ నారాయణరెడ్డి

**రామసముద్రం అక్టోబర్ అక్షర విజేత**
రామసముద్రం డిప్యూటీ తాసిల్దార్ గా శనివారం బాధితులు స్వీకరించారు ఎక్కడ నిధులు నిర్వహిస్తున్న నిమ్మనపల్లికి వెళ్లడంతో పీలేరు నుంచి రామసముద్రం బదిలీపై వచ్చాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పరిష్కరణ పరిష్కారం ఇచ్చే విధంగా తాను కృషి చేస్తానని ఆయన తెలిపాడు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# చిలకలూరిపేట రూరల్ మండలం రెవెన్యూ సర్వేయర్‌గా - యద్దనపూడి ప్రసాద్

**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేట రూరల్ మండలం రెవెన్యూ సర్వేయర్ గా యద్దనపూడి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు అనంతరం ప్రసాద్ ని దుశాలువతో సత్కరించిన ప్రత్తిపాటి...



## అబద్ధానికి ప్యాంటు, చొక్కా వేస్తే మాజీ సీఎం జగన్ రెడ్డి: ప్రత్తిపాటి

## కార్పొరేషన్ ఛైర్మన్లుగా బాధ్యతలు చేపట్టిన దామచర్ల సత్య, లంకా దినకర్ కు ప్రత్తిపాటి అభినందనలు

**అక్షర విజేత చిలకలూరిపేట**
అబద్ధానికి ప్యాంటు, చొక్కా వేస్తే మాజీ సీఎం జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అయిదేళ్ల అరాచకాలు మరిచి జగన్ చేస్తున్న గోబెల్స్ ప్రచారాలే అందుకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఇకనైనా మళ్లీ అధికారంలోకి వస్తామంటూ పగటికలలు మాని, కళ్లు తెరిచి రాష్ట్రంలో జరిగే సంక్షేమాన్ని చూడా లని చురకలు వేశారు. శనివారం మంగళగిరిలోని రాయల్ కన్వెన్షన్ సెంటర్ లో మారిటైమ్ బోర్డు ఛైర్మన్ గా దామచర్ల సత్యనారాయణ(సత్య) పదవీ ప్రమాణస్వీకారం సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. అలానే 20సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన లంకా దినకర్ ను కలిసి అభినందనలు తెలిపారు. తాడేపల్లిలోని పాతూరి అతిథిగృహంలో ఆయన్ను సత్కరించారు. అనంతరం మీడియాలో మా ట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి కూటమి వంద రోజుల పాలనపై మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిద్రలేచినప్పుడల్లా నోటికొచ్చింది మాట్లాడడం, ఆ చెత్తంతా సొంత సాక్షి పత్రికలో అచ్చోసుకోవడం తప్ప ఈ మూడున్నర నెలల్లో జగన్ చేసిందేంటని ప్రశ్నించారు ప్రత్తిపాటి.





# రాజుపేట హౌసింగ్ లబ్దిదారులకు శుభావార్త చేపిన ఎమ్మెల్యే యనమల దివ్య ......

**అక్షర విజేత కోటనందూరు.**
.ఇది మంచి ప్రభుత్వమే... అందులోనూ మా మంచి ఎమ్మెల్యే మా దివ్యమ్మ.. ఆమె డిక్షనరీ లో రాజకీయ వివక్షత అనే పదాలే కనబడవు.తండ్రి యనమల నుంచి ఒడిసిపట్టిన అభివృద్ధి ప్రదాయిని యనమల దివ్య.ఆమె ధ్యాస,శ్వాస ప్రతి నిరుపేదకు స్వగృహ యోగం కల్పించడమే.ఇందుకు రాజు పేట హౌసింగ్ కాలనే చక్కని ఉదాహరణ.వైకాపా హయాంలో తుని పట్టణ వాసుల కోసం రాజుపేట వద్ద ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4770ఇళ్ళను కేంద్రం మంజూరు చేయించింది.వైకాపా ఆరంభ శూరత్వం చూపించే గాని పేదోళ్ళ ఇళ్ళ నిర్మాణంపై పెద్దగా దృష్టి పెట్టలేదు.దీంతో కేవలం 199 మందికి ఆవాసం ఏర్పడింది.చాలా మంది ఇళ్ళు పునాదులకే పరిమితమైయ్యాయి.ఈలోగా ప్రభుత్వం మారింది.అప్పట్లో టిడ్కోఇళ్ళకు వైకాపా సర్కార్ మోకాలడ్డినట్టే ఇప్పటి ప్రభుత్వం కూడ ముందుకువెళ్ళనీయదేమోనని లబ్దిదారులు డోలాయమానంలో పడ్డారు.ఈలోగానే ఎమ్మెల్యే యనమల దివ్య లబ్దిదారులకు తీపి కబురు చెప్పారు.మంజూరైన అన్నీ ఇళ్ళనిర్మాణం పునః ప్రారంభించి ఉగాది నాటికి పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.దీంతో కదలిక మొదలయింది.లబ్దిదారులు నిర్మాణాలను తిరిగి మొదలెట్టారు ఇసుక కూడ ఉచితమైంది.కొంత భారం తగ్గిందంటున్న లబ్దిదారులు ఎమ్మెల్యే యనమల దివ్య ఎలాంటి వివక్షత చూపకుండా తమ వెన్ను తట్టి సొంటి కలను సాకారం చేసుకోవాలని పిలుపు నివ్వడం ఆమె రాజనీతికి ప్రతీకగా నిలుస్తుందంటున్నారు



## నేడు లైన్స్ క్లబ్ దూబచర్ల పార్టిండియా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం లయన్స్ క్లబ్ దూబచర్ల మరియు పార్ట్ ఇండియ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో పరమహంస యోగా నంద కంటి ఆసుపత్రి (ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ హైదరాబాద్ వారి అనుభంధ సంస్థ వేమగిరి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9-00 నుండి మ2-00 గంటల వరకు నిర్వహిస్తారని. శ్రీ సంఘమిత్ర విద్యాలయ, దూబచర్ల నందు నిర్వహిస్తున్నట్లు క్యాంప్ ఆర్గనైజర్ అంబటి శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ శిబిరంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయబడును అని అన్నారు. నల్లజర్ల మండలంలోని ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రామసముద్రం ఏ ఓ గౌస్ బాషా



**అక్టోబర్ అక్షర విజేత రామసముద్రం**
మండల పరిషత్ కార్యాలయంలో ఏ ఓ శనివారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రమణ గుండెపోటుతో మరణించడంతో మొలకలచెరువు అక్కడ నుండి బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన తెలియజేశాడు

## చిలకలూరిపేట మున్సిపల్ డి ఈ గా అబ్దుల్ రహీం



**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేట మున్సిపల్ డి ఈ గా షేక్ అబ్దుల్ రహీం బాధ్యతలు స్వీకరించారు.. ఈయన మంగళగిరి కార్పొరేషన్ నుండి చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయానికి బదిలీపై వచ్చారు.

## అన్నపూర్ణ దేవిగా అలంకరణ.

**అక్షర విజేత, దేవరపల్లి.**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి యాదవోలు రోడ్డులో మూడు బొమ్మల సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన మండపంలో శ్రీ సౌభాగ్య దుర్గాంబిక అమ్మవారి 15వ శరన్న నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం మూడవరోజు దుర్గంబిక అమ్మవారు అన్నపూర్ణమ్మగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ కమిటీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో ఏ.ఎం.జీ క్రీడాకారులకు కాంస్య పథకాలు.

**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేట పట్టణంలోని ఏ.ఎం.జీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న అండర్ -19 బాలుర విభాగంలో చరణ్, దేసిక్, అండర్-19 బాలికల విభాగంలో స్వాతి, లక్ష్మీప్రియలు స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో కాంస్య పథకాలు సాధించారు. ఈ పోటీలు ఏలూరు జిల్లా పెదవేగి ఎ.పి.ఎస్.డబ్ల్యూ. ఆర్. జూనియర్ కళాశాలలో ఈనెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఉమ్మడి గుంటూరుజిల్లా జట్టు తరపున పాల్గొని విశేష క్రీడా ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయిలో కాంస్య పథకం రావడానికి తమ వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా శనివారం ఏ.ఎం.జీ పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఏ.ఎం.జీ సంస్థ డైరెక్టర్ అరుణకుమార్ మహంతి మాట్లాడుతూ చదవుతో పాటు క్రీడల్లో కూడా రాణించి భవిష్య త్తులో ఉన్నతమైన శిఖరాలు అందుకోవాలని కోరారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహారావు, సహాయ కార్యదర్శి పద్మాకరరావు, పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా సాఫ్ట్ బాల్ కోచ్ కవి, ఏఎంజీ పాఠశాల హెచ్ఎం కృపాదానం, వ్యాయామోపాధ్యాయులు రాజు, రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు.



# మన సంస్కృతి సంప్రదా యాలు జాతి చరిత్రకు చిహ్నాలు.. ఎమ్మెల్యే అంజిబాబు......

**అక్షరవిజేత,భీమవరం :**
మన భావితరాలకు మంచి సంస్కృతి సంప్రదాయాలపై ఆదరణ పెరుగుతుందని, ప్రాచీన కాలం నాటి ఆచారాలు సంప్రదాయా లు సమాజంలో జరుగుతూనే ఉన్నాయని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజి బాబు) అన్నారు. శ్రీరాంపు రంలోని శ్రీజగన్నాత కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరుగు తున్న 32వ శరన్నవరాత్రి మహోత్సవాలలో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని అమ్మ వారిని దర్శించు కున్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి విజయం చేకూ రాలని దసరా విజయమాతను కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, సుంకర రవి, బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామ కృష్ణ,పత్తి హరి వర్ధన్,యర్రం శెట్టి శివ,కునా.శ్రీనివాస్ రావు (గ్యాస్ శ్రీను) పెయింటర్స్ అండ్ ఆర్టిస్టు వెల్పర్ అసోసియేషన్ అధ్యక్షులు పితాని సత్యనారాయణ, కార్యదర్శి పోన్నా రంగారావు, ఉపాధ్య క్షులు జ్యోశు ల మల్లిఖార్జు నరావు, సహాయ కార్యదర్శి గండికోట వీర స్వామి, కోశా ధికారి పనమట దుర్గారావు, ఆలయ అర్చకులు బ్రహ్మ జ్యోసుల సుబ్రహ్మణ్యం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎపిఐఐసి చైర్మన్ గా రామరాజు బాధ్యతలు స్వీకరణ..

**అక్షరవిజేత,భీమవరం:**
ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (ఎపిఐఐసి) చైర్మన్ గా ఉండి మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) శనివారం పదవి బాధ్యతలను చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన రామరాజును కృష్ణ బలిజ టీడీపి బిసి రాష్ట్ర సాధికారిత కమిటీ సభ్యులు గంటా త్రిమూర్తులు అభినం దనలు తెలిపి సత్కరించారు. భీమవరం, ఉండి నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎత్తున పాల్గొని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యలమంచిలి శ్రీను, విన్నకోట వినాయక్, రాజు, మరపట్ల శ్యామ్, కాపా అమర్ బాబు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.






# సమస్యను పరిష్కరించండి

## సమస్యను అధికారులకు తెలిపిన ఎంపీటీసీ మొండి మల్లికార్జున


**అక్షర విజేత డి హిరేహల్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరే హల్ మండల పరిధిలోని సోమలాపురం గ్రామం నందు శుక్రవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా జనతా కాలనీ నందు ఇళ్లలోనికి వర్షపు నీరు పోయిన విషయాన్ని తెలుసుకున్న ఎంపీటీసీ మొండి మల్లికార్జున జనతా కాలిని నందు పరిస్థితులను తెలుసుకొని డ్రైనేజ్ అస్తవ్యస్తం గురించి అధికారులకు చరవాణి ద్వారా సమస్యను అధికారులకు తెలియజేశారు. అనంతరం సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు.







## చంద్రఘంట అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు




**అక్షరవిజేత, శ్రీశైలం :**
శ్రీశైల మహాక్షేత్రం దసరా మహోత్సవాలలో భాగంగా శనివారం నవదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని చంద్రఘంట స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది. నవదుర్గలలో మూడవ రూపమైన ఈ దేవి దశ భుజాలను కలిగి ఉండి ప్రశాంతమైన వదనంతో సాత్విక స్వరూపిణిగా ఉంటుంది. ఈ దేవి శాంతస్వరూపిణి అయినప్పటికీ యుద్ధోన్ముఖురాలై ఉండటం విశేషం. ఈ అమ్మవారి మస్తకంపై అర్ధచంద్రుడు అలరాడుతున్న కారణంగా ఈ దేవిని చంద్రఘంటాదేవిగా పిలుస్తారు. ఈ దేవిని పూజించడం వల్ల భక్తుల కష్టాలన్నీ తీరుతాయని శాస్త్రాలు చెప్పబడుతోంది. ఇంకా ఈ దేవీ ఆరాధన వల్ల సౌమ్యం, వినమ్రత కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి.

## మురడి శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

### మురడీలో ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

**అక్షర విజేత డి హిరేహళ్**
అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి హిరేహల్ మండలంలోని ప్రసిద్ధి గాంచిన మురడీ గ్రామమునందు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు శనివారం విశేషా పూజలు నిర్వహించారు. శ్రీ మురడి ఆంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.



స్వామివారు ఆలయంలో అర్చనలు అభిషేకాలు విజేత పూజలు దీపారాధన చేసి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. శనివారం నాడు స్వామివారిని దర్శించుకుంటే మేలు జరుగుతుందని భక్తులు నమ్మకంతో మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మురడి ఎంపిటిసి గంగాధర ఆలయ అర్చకులు రామాంజనేయులు పవన్ వారి భక్తాదులు పాల్గొన్నారు.

## ద్రాతృత్వం చాటుకున్న టిడిపి క్లస్టర్ ఇంచార్జి కాదలూరు మోహన్ రెడ్డి



**అక్షర విజేత డి హిరేహల్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహల్ మండల పరిధిలోని బాదనహల్ నుండి దొడగట్టకు పోవు దారి రాత్రి కురిసిన వర్షానికి కోతకు గురి కావడం జరిగింది. వాహన దారులు ఇబ్బందులను గ్రహించి తక్షణం తన వంతుగా సొంత ఖర్చులతో ట్రాక్టర్ జెసిబి సహాయంతో ఆ గుంతను పూడ్చి ద్రాతత్వం చాటుకున్నాడు. అనంతరం వాహనదారులు అటు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జి కాదలూరు మోహన్ రెడ్డి దొడగట్ట రామాంజనేయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్

**రామసముద్రం 5 అక్షర విజేత**
కార్యాలయాన్నిమదనపల్లె సబ్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. 22 ఏ,ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. సంబంధిత వివరాలను తహసీల్దార్ నిర్మలా దేవి ని అడిగి తెలుసుకున్నారు. కమ్మవారిపల్లె కు చెందిన ఓ రైతు తనకు సంబంధించి సర్వేనంబర్ 101,/7 లో 1.36 సెంట్ భూమిలో 36 సెంట్లు అన్యాక్రాంతం అయ్యిందని సబ్ కలెక్టర్ పిర్యాదు చేసారు.



# విరాళం వితరణ.వాల్మీకి సంఘం అధ్యక్షులుబండి క్రిష్టప్ప...

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప గంగమ్మ దేవాలయం నిర్మాణం కు విరాళం వితరణ చేశారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో ఆ సేవాసమితి ఉపాధ్యక్షుడు మలకన్న, కోశాధికారి బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, పలువురు సభ్యులతో కలసి రూ. 5100లు విరాళం ఇచ్చారు. గుమ్మగట్ట మండలం తాళ్లకెర గ్రామానికి చెందిన బెస్త సామాజిక వర్గానికి చెందిన శ్రీరాముల తో పాటు ఆ ఆలయ కమిటీ సభ్యులు నాగేంద్ర తదితరులు గంగమ్మ దేవి ఆలయ నిర్మాణం విషయమై వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులకు వివరించడంతో ఆయన అందుకు సమ్మతించి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సేవాసమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు అజయ్ టైలర్ రఘు, ఎలక్ట్రిషన్ సిద్ధప్ప, రాముడు తదితరులు



పాల్గొన్నారు.

# రాయదుర్గంలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు





**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని పాత బస్టాండ్ నందు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో మళ్లీ అన్న క్యాంటీన్లు ప్రారంభమయ్యాయన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారమే రాష్ట్రంలో 175 క్యాంటీన్లను ప్రారంభించినట్లు తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవాడికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను మూసివేచాడని ఆయన మండిపడ్డారు. ధనవంతులు మాదిరిగా పేదవాడి కడుపు నింపేందుకు రుచి శుచిగా అన్ని వసతులతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుంటే జగన్ ఓర్చలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. అన్న క్యాంటీన్ భవనం అవసరం లేదని కాక హెూటల్ సరిపోతుందని చెప్పిన జగన్ మరోసారి తన పెత్తందారితనం బయటపెట్టాడని విమర్శించారు. అన్న క్యాంటీన్‌ను మూసివేసిన రోజు నుంచి ఇప్పటివరకు ఐదేళ్లు దాతల సహకారంతో నిర్వహిస్తూ పేదల ఆకలి బాధ తీరుస్తున్నామని అన్నారు.

# గాయత్రి మాత అలంకారంలో కొలువుదీరిన మావుళ్ళమ్మ అమ్మవారు...





**అక్షరవిజేత,భీమవరం:**

పశ్చిమ గోదావరి జిల్లా భీమవ రం ఇల్లవేల్పు శ్రీ మావు ళ్లమ్మ అమ్మవారి దసరా మహెూత్స వాలు సందర్భంగా మావుళ్ల మ్మ వారి దేవస్థానం నందు శ్రీ దేవి నవరాత్రులలో భాగంగా బుధవారం ఈ రోజు అమ్మవా రిని గాయత్రి మాత అలంకా రంలో కొలువు దీరారు. గాయ త్రిమాత వెదలలో కెల్లా ఆది దేవత ఈ రూపంలో అమ్మవా రిని దర్శించుకుంటే మంచి సంకల్పాలు మంచి ఆలోచ నలు ఇచ్చిరక్షించే తల్లి పంచ ముఖాలతో దర్శనం ఇచ్చే దేవతను ఈరోజు దర్శించు కుంటే మంచి చదువులు మంచి వ్యాపార అభివృద్ధి కలుగుతుంది అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు వేలాది సంఖ్యలో పోటెత్తారు. కాలస్థా పన పూజ ఆలయ చైర్మన్ మానేపల్లి నాగేశ్వర రావు దంపతులు నిర్వహిం చారు ఆలయం ప్రధాన అర్చకులు మద్దిరాల.మలికార్జున శర్మ పుజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆలయం ప్రధాన అర్చకులు మద్దిరాల.మలి కార్జున శర్మ, మాజీ చైర్మన్ కారుమూరి. సత్యనారాయణ మూర్తి,పొ త్తూరి.బాపి రాజు, వబిలిశెట్టి. రామకృష్ణ,చల్లా.రాము,ఆల య సిబ్బంది పాల్గొ న్నారు..

# నిరుపేదలకు అండగా నిలిచిన... ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ...

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణానికి చెందిన భారతీయ జనత పార్టీ కార్యకర్త తరుణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం కన్నవేంకటేష్ సహకారంతో ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ రాయదుర్గం నాగయ్య, గోనబావి ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం రాయదుర్గం పట్టణంలోని యాచకులకు నిరాశ్రయులకు అల్పాహారం పొట్లాలు అందించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఆనంద్ మాట్లాడుతూ తరుణ్ కుమార్ పుట్టినరోజు ఆకలి తీర్చే పుణ్య కార్యక్రమం కావాలన్న గొప్ప మానవత్వంతో కన్నా వెంకటేష్ మమ్మల్ని సంప్రదించగా శనివారం ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు.గొప్ప మనసుకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యలు, సంతోషంగా జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూన్నాం అన్నారు.ద



# పేద అర్చకులను ఆదుకున్న ఎన్డీఏ ప్రభుత్వం...

# తోట సీతారామలక్ష్మి....

**అక్షరవిజేత,భీమవరం :**

ఏపీలోని చిన్న ఆలయాలలో ధూప,దీప, నైవేద్య సహాయా న్ని పెంచినందుకు భీమవరం పట్టణ బ్రాహ్మణ అర్చకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. భీమవరం టిడిపి నియోజక వర్గ కార్యాలయంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు నిర్వహిం చిన సమావేశంలో టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్య రాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలో భాగంగా ఏపీలోని 5400 చిన్న ఆలయా లలో ధూప,దీప, నైవేద్యల కోసం 10వేలు రూపాయలను సహాయాన్ని ఎన్డీఏ ప్రభుత్వం పెంచి పేద బ్రాహ్మణ అర్చకు లను ఆదుకోవడం అభినందనీ యమన్నారు.టిడిపి బ్రాహ్మణ సాధికారిక సమితి జిల్లా కన్వీన ర్ చెరుకువాడ సంతోష్ కుమా ర్ మట్లాడుతూ భీమవరంలో నిర్వహించిన యువగలం పాద యాత్రలో నారా లోకేష్ నకు చిన్న దేవాలయాల ధూప దీప నైవేద్యాలు పేద అర్చకులకు జీవనోపాధి పెంపొందించవల సినదిగా అర్జీ సమర్పించామ ని అందుకు స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలకు పేద బ్రాహ్మణ అర్చకులకు సహా యం అందించినందుకు ఎన్డీఏ ప్రభుత్వం మరియు చంద్రబా బు నారా లోకేష్ లకు ధన్యవా దాలు తెలిపారు. సమావేశ అనంతరం వైసీపీకి చెందిన పాండ్రంగి పవన్ శర్మను టిడిపి లో చేరగా తోట సీతారామలక్ష్మి టీడీపీ కండువా వేసి ఆహ్వానిం చారు.ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు కార్య దర్శి నేదునూరి గంగాధర్ తిలక్ పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా జిల్లా మహిళా ఉపాధ్యక్షు రాలు సయ్యద్ నసీమా బేగం బ్రాహ్మణ సమైక్య నాయకులు మిర్తిపాటి గున్నేశ్వరరావు వేలూరి శ్రీధర్ వేలూరి కిరణ్ మారేళ్ళ అఖి లేష్ వేలూరి బుజ్జి మైల వరం మణికంత కొండేపూడి.మణికంత తదితర నాయకులు పాల్గొన్నారు.





# స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం...






**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం మండలంలోని 74 ఊడేగోళం గ్రామంలో స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ మిషన్ స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల బి.ఏ విద్యార్థిని విద్యార్థులు మరియు ఇతర విద్యార్థులు కళాశాల పరిసరాలలో ఉన్నటువంటి వ్యర్థ పదార్థాలను, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ రఘురామమూర్తి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు స్వచ్ఛభారత్ మిషన్ ఏర్పాటు చేసి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని స్ఫూర్తిగా తీసుకొని పరిసరాల పరిశుభ్రత విషయంలో ఉత్సాహంగా పాల్గొంటూ స్వచ్ఛభారత్ లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మన ఇల్లు మన రాష్ట్రం మన దేశం అందంగా ఉంటుందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య భారత్ ను సృష్టించగలమన్న దృఢ సంకల్పం మీలో కలగాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు అధ్యాపకులు పరీషా, బాబు, ప్రసాద్, విజయ్ కుమార్, వెంకటేష్ ,దేవదాసు, పాలరాజు, రఘు మల్లికార్జున్, చంద్రశేఖర్, యన్ ఎస్ ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ జి .కోదండరాములు దొడ్డ నాగప్ప ఎన్సిసి క్యాడెట్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మాలలంతా న్యాయ పోరాటానికి సిద్ధం కావాలి...

## దళిత వైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంట సుందర్ కుమార్...

**అక్షర విజేత, భీమవరం:**
ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దాఖలైన రివ్యూ పిటిషన్ సుప్రీం కోర్ట్ కొట్టి వేసిందని న్యాయపరంగా ఇంకా అనేక అవకాశాలు ఉన్నాయని ఎస్సీ లో ఉన్న కొన్ని కులాలు మరియు ఎస్టీ లో ఉన్న వర్గాల వారు ఆధ్వర్యంలో అధైర్య పడవద్దు అని దళిత వైక్యవే దిక రాష్ట్ర అధ్యక్షులు గంటా. సుందర్ కుమార్ తెలియ జేశారు శనివారం స్థానిక భీమవరం గవర్నమెంట్ హాస్పిటల్ నుండి భీమవరంలో లో గల అంబేద్కర్ చౌక వరకు మోటార్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంట సుందర్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉన్న వేసుల బాటుఆధారంగా న్యాయపో రాటానికి కూడిన నిపుణులతో కూడిన సమావేశం ఏర్పాటు చేసి అనంతరం వాటిపై చర్చి స్తామని మళ్లీ ఎస్సీ సంఘాలు తరపున సుప్రీంకోర్టులో పిటి షన్ దాఖలు చేస్తామని ఆయ న అన్నారు. మాలలంతా ఏకమై



న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో పాలపర్తి.జోన, గొల్ల రాజ్ కుమార్, మరపట్ల ముని య్య ,ఏలేటి.సునీల్ కుమార్ , సాదే.మహేష్,కర్ర కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## దసరా పండుగకు ఊరు వెళ్తున్నారా.జాగ్రత్త...

## అర్బన్ సీఐ జయా నాయక్...

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
సొంత ఊర్లకు వెళుతున్నారా జాగ్రత్త అంటూ రాయదుర్గం అర్బన్ సీఐ జయ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు ఇంటికి తాళాలు వేసి వారి యొక్క సొంత గ్రామాలకువెళు తుంటారు. స్కూళ్లకి సెలవులు ఉన్నందువలన తల్లిదండ్రులు, పిల్లలు, కుటుంబ సభ్యులు కలిసి విహారయాత్రలకు వెళ్తుంటారు. ఊరికి వెళ్లేటప్పుడు మీ ఇంట్లోని విలువైన వస్తువు లను, బంగారం, డబ్బులను మీ వెంట తీసుకోని వెళ్ళాలి లేదా బ్యాంక్ లాకర్ లో దాచి వెళ్ళాలి లేదా ఇంట్లో ఎవరినైనా ఉంచి వెళ్లగలరని లేదా మీ ఇంటి పక్కవారు నమ్మకస్తులు ఉంటే ఇంటి వైపు చూస్తుండు మని చెప్పాలన్నారు. మీ ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని,మీ ఫోన్లో మీ ఇంటిని చూస్తూ కనిపెడుతూ ఉండాలన్నారు.మీ గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు తిరు గుతున్నట్లయితే వెంటనే పోలీస్ వారికి 9440901869 లేదా 100కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఆర్టీసీ లేదా ఇతర పబ్లిక్ రవాణా మార్గాలలో ప్రయాణించేవారు తప్పనిసరిగా తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు



## చంద్రఘంటా అలంకారంలో శ్రీశైల భ్రమరాంబ.. రావణ వాహనంపై ఆదిదంపతుల కటాక్షం



**అక్షర విజేతశ్రీశైలం :**
దేవీ శరన్నవరాత్రులు శ్రీశైల క్షేత్రంలో నేత్రపర్వంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు భ్రమరాంబ అమ్మవారి చంద్రఘంట అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదిపరాశక్తుల్లో తృతీయ రూపిణి అయిన చంద్రఘంటాదేవి యుద్ధోన్ముఖురాలైసింహవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమివ్వగా.. రాత్రి రావణ వాహనసేవపై ఆది దంపతులు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఉదయం అమ్మవారికి ప్రాతః కాల పూజలు, విశేష కుంకుమార్చనలు, నవవరణార్చనలు, జపానుష్టా పారాయణాలు, చతుర్వేద పారాయణాలు, చండీ, దుర్గ, కాళి, లలితార్చనలు, కుమారి పూజలు చేశారు. అదేవిధంగా స్వామివారికి రుద్రహెూమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణం జరిపించారు. మధ్యాహ్నకాలార్చన, సహస్రనామార్చన, మహానివేదన అనంతరం సాయంకాలం జపానుష్టానాలు, ప్రధాన అర్చకులు వీరయ్య, మార్కండేయ శర్మలు తెలిపారు.చంద్రఘంటాదేవి రూపంలో అమ్మవారిని అలంకరించి అమ్మవారి సింహ మండపం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై అర్చక వేదపండితులు పూజలు నిర్వహించారు. ఈ దేవి పది చేతులతో కుడి వైపు పద్మం, బాణం, ధనస్సు, అభయహస్తం, జపమాలను, ఎడమ వైపు త్రిశూలం, గద, ఖడ్గం, పంచముద్ర, కమండలాన్ని ధరించి భక్తులకు దర్శనమిచ్చింది. ప్రశాంత వదనంతో శాంతరూపిణిగా ఉన్నప్పటికీ యుద్ధోన్ముఖురాలై ఉంటుంది. ఈ అమ్మవారు తలపై అర్ధ చంద్రుడుని ఘంటాకారంలో ధరించడం వలన ఈ అమ్మవారిని చంద్రఘంటాదేవిగా పిలుస్తారు. అమ్మవారిని పూజించడం వలన భక్తుల కష్టాలు తీరుతాయని, ఈ దేవి ఆరాధన వలన సౌమ్యం, వినమ్రత కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి.పది తలల రావణుడిపై..అక్కమహాదేవి అలంకార మండపంలో ఏర్పాటు చేసిన రావణ వాహనసేవపై ఆసీనులైన స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రఘంటా దేవి సమేతుడైన భ్రమరాంబ సమేత మల్లికార్జునుడు రావణ వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. గ్రామోత్సవంలో భాగంగాఉత్సవ మూర్తులు మయూర వాహనంపై గంగాధర మండపం నుంచి మొదలై.. నంది మండపం మీదుగా బయలు వీరభద్ర స్వామి ఆలయం వరకు సాగింది. గ్రామోత్సవంలో నాదస్వరం, కేరళ చండీ మేళం, కొముకోయ నృత్యం, థయ్యం, విళక్కు, స్వాగత నృత్యాలు, కోలాటం, వేషధారణలు, అశ్వ ప్రదర్శన, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లన గ్రోవి, త్రిశూలం, జేగంట, కంచుడోలు, కొమ్ము, తాళాలు, చెక్కభజన, డోలు విన్యాసం, వీరభద్రడోలు కుణిత కన్నడ జానపదాలు ఆధ్యాంతం కనుల పండువగా సాగింది. ఉత్సవం తర్వాత సువాసిని పూజ, కాళరాత్రిపూజ మంత్రపుష్పంతో పాటు తీర్థప్రసాద వితరణ ఆది దంపతులకు ఆస్థానసేవ జరిపించారు. కార్యక్రమంలో ఈఓ పెద్దిరాజు, పీఆర్వో శ్రీనివాసరావు, పర్యవేక్షకులు అయ్యన్న, హర్యానాయక్ ఉన్నారు. అదే విధంగా ఆలయ దక్షిణ మాడవీధిలో కళారాధన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా భక్తులను ఆకట్టుకున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు.



# ఒక సిద్ధయోగి అస్థిమాలను ధరించి.. అష్టసిద్ధులను పొందాడు

శంబరుడి కుతంత్రం జరిగిన కథ : ఏడుగురు మిత్రుల కథ ఇది. వారిలో ఐదోవాడైన కుచుమారుడి గురించి ఇప్పుడు చెప్పుకొంటున్నాం. అతను ధారానగరానికి వస్తూ అడవిలో దారి తప్పాడు. మరణించిన పురందరపురం యువరాణి సరస్వతిని వాదంలో ఓడించి, ఆమె రాజ్యాన్ని కైవసం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాడు.



శంబరుడి కుతంత్రం

ఎ జరిగిన కథ : ఏడుగురు మిత్రుల కథ ఇది. వారిలో ఐదోవాడైన కుచుమారుడి గురించి ఇప్పుడు చెప్పుకొంటున్నాం. అతను ధారానగరానికి వస్తూ అడవిలో దారి తప్పాడు. మరణించిన ఒక సిద్ధయోగి అస్థిమాలను ధరించి.. అష్టసిద్ధులను పొందాడు. పురందరపురం యువరాణి సరస్వతిని వాదంలో ఓడించి, ఆమె రాజ్యాన్ని కైవసం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాడు.

రెండు పరీక్షలు నెగ్గిన తరువాత కుచుమారునికి మరో అసలైన పరీక్ష పెట్టింది సరస్వతి. తన వద్దనున్న మొద్దు చిలుకను అతని వద్దకు పంపి, దానిచేత మాట్లాడించమని చెప్పింది. కుచుమారుడు ఆ చిలుకను అందుకుని ముద్దుపెట్టుకుంటూ..“ఓసి చిలుకా! నీకు సరస్వతి ఏయే విద్యలు నేర్పింది? మీ రాజపుత్రిక సందేశమేమిటో చెప్పు!” అని అడిగాడు. కానీ, ఆ చిలుక పలకలేదు. అప్పుడు దానిని తీసుకొచ్చిన దాది..“అయ్యా! ఈ చిలుకను మా సరస్వతి విదేశాల నుంచి తీసుకొచ్చింది. ఎంత ప్రయత్నించినా దీనికి మాటలు రాలేదు. కనుకనే దీనికి మాటలు నేర్పమని కోరుతున్నది” అని చెప్పింది.

“సరే అయితే.. దీనిని రేపు పంపిస్తాను. నువ్వెళ్లు” అని సెలవిచ్చి పంపాడు కుచుమారుడు.ఆ రాత్రికి ఎవరూ లేని సమయంలో తన మెడలోని సిద్ధుని ఎముకల మాలను చిలుకకు తగిలించాడు.

“ఓసీ చిలుకా! సర్వవిద్యలూ ఎరిగిన ప్రౌఢవయ్యావు. ఇక మాట్లాడవే!” అన్నాడు. మరు నిమిషంలో సర్వగ్రాహిణీ యంత్రంలా చిలుకకు విద్యలు వచ్చేశాయి. ఆశుకవిత్వం సైతం చెప్పసాగింది. సంతృప్తి పడిన కుచుమారుడు తన అస్థిమాలను వెనక్కు తీసుకున్నాడు. మరునాడు దాది వచ్చి, చిలుకను తీసుకుపోయింది.

“ఏమే మొద్దు చిలుకా! సుద్దులేమైనా నేర్చుకున్నావా?” అని అడిగింది సరస్వతి.“నేను మొద్దు చిలుకనో, ముద్దు చిలుకనో ఇకమీదట చూస్తావు. నేను కుచుమారుని శిష్యుడినయ్యాను. నన్ను ఏ విద్యలలోనైనా పరీక్షించుకో!” అన్నది చిలుక. ఆ మాటలకు నిశ్చేష్టురాలై.“సరే అయితే.. చతుష్షష్టి కళల పేర్లు చెప్పు?” అన్నది సరస్వతి.

“కుచుమారుని శిష్యుణ్ని అడగాల్సిన ప్రశ్నేనా ఇది?! ఇంత చిన్న ప్రశ్నకు నేనెందుకు?” అంటూ.. వరుసగా అరవైనాలుగు కళల పేర్లు చెప్పి..

“కావాలంటే.. నన్ను ఏ విద్యలో అయినా పరీక్షించుకో!” అని సవాల్ విసిరింది చిలుక.దాని మాటలకు సరస్వతికి భలే సరదా వేసింది. అబ్బురపడుతూ..

“అన్ని విద్యలు నేర్చినావుటే.. ఏదీ ఇది చెప్పు చూద్దాం!” అంటూ.. వరుసగా ఆరు శాస్త్రాలలో వివిధ ప్రశ్నలు వేసింది. అన్నిటికీ చిలుక తెలివిగా సమాధానం చెప్పింది. వాటిని విన్న తరువాత సంబరపడి పోయిన సరస్వతి తన దాసి అయిన సారసికతో..“ఈ చిలుక పలుకులు వింటుంటేనే ఆ కుచుమారుడు ఎంతటివాడో అర్థమవుతున్నది. నేను అతణ్ని వరించాను” అన్నది.

“అదేమిటమ్మా! అతని రూపం, యవ్వనం, ధనం వంటివన్నీ చూడకుండా ఎలా?” అన్నది దాది.

“నువ్వు ఆయన్ను చూడలేదా? అందగాడు కాదా?! కాకపోయినా సరే.. ఇంతటి పండితుణ్ని వరించకపోతే నా చదువు, జన్మ వ్యర్థమవుతాయి” అన్నది సరస్వతి.

“నేను ఆయన్ను సరిగా చూడలేదమ్మా! పోనీ.. రేపోసారి వెళ్లి రమ్మంటారా?” అని అడిగింది దాది.“అవసరం లేదు. నలదమయంతులకు మధ్య హంసలా.. ఈ చిలుకే ఇకనుంచి మా మధ్య రాయబారం నడపగలదు” అన్నది సరస్వతి. తన మెడలోని ముత్యాలపేరును చిలుక నోటికి అందించింది. హంస తామరతూడును కరచి పట్టుకున్నట్లు ఆ ముత్యాలహారాన్ని ముక్కున పెట్టుకుని చిలుక ఎగిరింది. కుచుమారుని విడిదిలో అతని ముందు వాలింది. అతని ఎదుట హారాన్ని ఉంచి.. సరస్వతి పంపించిన సందేశాన్ని వినిపించింది. అతను ముత్యాలహారాన్ని తన మెడలో వేసుకున్నాడు.

‘నేను ఆమె ఇచ్చిన హారాన్ని గుండెలమీద పెట్టుకున్నానని చెప్పు” అని సరస్వతికి తన తిరుగు సందేశం పంపించాడు. అలా వారిమధ్య కొంతకాలం చిలుక రాయబారం నడిచింది. ఒకనాడు తనతో వచ్చిన శంబరునితో..“ఓరీ! రాజ్యలక్ష్మితోపాటుగా త్వరలో సరస్వతి నా పరం కానున్నది” అని చెప్పాడు కుచుమారుడు. అప్పుడు శంబరుడు..“అయ్యా! ఇదంతా మా తండ్రిగారి ఉపదేశం వల్లనే కదా! రాజ్యం వచ్చిన తరువాత మీకు మా మీద దయ ఉంటుందో లేదో..” అని నసిగాడు. అందుకు కుచుమారుడు నవ్వుతూ..“శంబరా! రాజ్యం శాశ్వతమా? అటువంటి చింత పెట్టుకోకు. అయినా నాతోపాటు ఈ రాజ్యానికి నా మిత్రులు ఆరుగురు భాగస్థులు కాగలరు. వారితోపాటే నువ్వు కూడానూ. నా మిత్రులిప్పుడు నా దగ్గర లేరు. నువ్వు ఉన్నావు. మా పెళ్లి పెద్దవు నువ్వే” అని నవ్వుతూ చెప్పాడు. శంబరునికి ఆ మాటలు ములుకుల్లా బాధించాయి.‘వీడికప్పుడే రాజ్యం వచ్చేసినట్లు గప్పాలు కొడుతున్నాడు. నా తండ్రివల్లనే ఇదంతా సాధ్యమైందన్న విశ్వాసం కూడా లేకుండా ఎక్కడో ఉన్న మిత్రులకు రాజ్యం పంచి పెడతాడట. నేను వీడి పెళ్లికి నానా చాకిరీ చేయాలట. చూస్తాను’ అని మనసులో తలపోశాడు. కుచుమారుడు ఆ రాత్రి నిద్రపోతున్న సమయంలో ఒక పెద్ద బండరాయి తెచ్చి అతని నెత్తి బద్దలుకొట్టాడు శంబరుడు. ఆ తరువాత అతణ్ని ఎత్తి, కందకంలో పారేశాడు.‘ఇంక ఈనాటినుంచి నేనే కుచుమారుణ్ని. ఈ రాజ్యమూ, సరస్వతి కూడా నాకే దక్కగలవు’ అనుకున్నాడు. తానే కుచుమారుడిగా ప్రవర్తించసాగాడు. మరునాడు రాజకుమారి యథాతథంగా తన చిలుకను రాయబారం పంపించింది. అది వస్తూనే..“శంబరా! మా గురువుగారెక్కడ?” అని ప్రశ్నించింది. అందుకు శంబరుడు విసుక్కుంటూ..“నేనే కుచుమారుణ్ని. నీకు కళ్లు కనిపించడం లేదా?!” అని ప్రశ్నించాడు.‘శంబరా! నువ్వు నేనెరుగని వాడివి కావు. దయచేసి మా గురువుగారు ఎక్కడ ఉన్నారో చెప్పు!” అన్నది చిలుక.‘దీనిని విడిచిపెడితే సరస్వతికి నిజం చెప్పగలదు’ అని తలపోసిన శంబరుడు ఆ చిలుకను చేజిక్కించుకున్నాడు. దాని మెడవిరిచి చంపేశాడు. ఎవరూ చూడకుండా పాతిపెట్టాడు. రెండురోజులు గడిచినా కుచుమారుని వద్దకు వెళ్లిన చిలుక వెనుతిరిగి రాకపోవడంతో సరస్వతి కంగారు పడింది. ఏం జరిగిందో తెలుసుకోమని దాసిని పంపించింది.ఆమె విడిదికి వచ్చి..“అయ్యా! కుచుమారుల వారున్నారా?” అని ప్రశ్నించింది.“అదేమిటి సారసికా! ఇదివరకు నన్ను చూసినదానివే కదా! మరిచిపోయావా? నేనే కుచుమారుణ్ని” అన్నాడు శంబరుడు.ఆమె శంబరుడి ముఖం చూస్తూనే..‘మహాపండితుడైన కుచుమారుడెక్కడ? ఇతనెక్కడ?! వీని ముఖాన దరిద్రదేవత తాండవిస్తున్నది’ అని మనసులో తలపోసింది.“అయ్యా! మీవద్దకు పంపిన చిలుక తిరిగి రాలేదు. రెండురోజుల నుంచి మాకు ఏ వర్తమానం అందలేదు” అన్నది దాసి.“అయ్యయ్యో! చెప్పడం మరిచాను. మొన్న చిలుక నావద్దకు వచ్చినప్పుడు దానికి జామపండు పెడదామని లోపలికి వెళ్లాను. ఇంతలో ఒక రాకాసి పిల్లి వచ్చి, దాన్ని తినేసింది” అని విచారంగా చెప్పాడు. మళ్లీ తనే..“అన్నట్లు మీ సరస్వతి ఏదైనా సందేశం పంపించిందా?!” అని ప్రశ్నించాడు శంబరుడు.“నేటికి మరేమీ లేదు” అని వెనుతిరిగింది సారసిక.యువరాణి సరస్వతి దగ్గరికి వచ్చి..“అమ్మా! నా అంచనా నిజమైతే, అతను నిజమైన కుచుమారుడు కాదు. మనం మోసపోయాం” అని చెప్పింది. అప్పుడు సరస్వతి మరో చిలుకను కుచుమారుని బసకు పంపింది. దానిని తీసుకువెళ్లిన సారసిక..“అయ్యా! ఆ పాతచిలుక మరణం మా సరస్వతిని చాలా కుంగదీస్తున్నది. ఈ చిలుకకు మాటలు నేర్పితే ఆ విచారం పోతుంది. ఆమె సందేశమంతా ఇందులో ఉంది” అని ఒక పత్రికను చేతికి అందించింది. శంబరుడు ఆ పత్రికను అటూఇటూ తిప్పి చూశాడు. ఆ లిపి అతనికి అర్థం కాలేదు. కోపాన్ని అభినయిస్తూ..“మాటిమాటికీ మా విద్యలను వృథాగా వినియోగించడం నాకిష్టం లేదు. ఒకమారు పరీక్షించారు. సమాధానం ఇచ్చాను. మీకు నచ్చకపోతే చెప్పండి.. నా దారిన నేను పోతాను. అంతేకానీ ఇలా అవమానించడం మీ రాకుమారికి తగదు” అని హెచ్చరించాడు శంబరుడు. ఆమె వెనుతిరిగి వచ్చి సరస్వతితో అంతా వివరంగా చెప్పింది.‘కనీసం మీరు లేఖలో రాసిన లిపి కూడా అతగాడికి బోధపడలేదు’ అని ముక్తాయించింది. సారసిక వెళ్లిన తరువాత శంబరుడు నిదానంగా ఆలోచించాడు.‘ఇక్కడే ఉంటే నా గుట్టు బయటపడక మానదు. వీళ్లకు తెలియకుండాపారిపోవడమే మంచిది’ అని తగిన సన్నాహాలు చేసుకోసాగాడు. ఇంతలో అతని విడిది బయట మంగళవాద్యాలు వినిపించాయి. పురందరపురం మంత్రులు కుచుమారుని ఎదుటికి వచ్చి, నమస్కరించారు.“అయ్యా! మా యువరాణికి తగిన వరుణ్ని తీసుకురాలేక.. విరక్తితో మా మహారాజుగారు వానప్రస్థానికి వెళ్లిపోయారు. ఆమె స్వయంవర నిర్ణయం తెలియచేయగానే తనకు కాబోయే అల్లుడికి.. యువరాణితోపాటుగా ఈ రాజ్యాన్ని కూడా కట్టబెట్టమని మమ్మల్ని నియమించి వెళ్లారు. ఆమె మిమ్మల్ని వరించినట్లు నిన్ననే మాకు వర్తమానం అందచేసింది. త్వరలో మీ ఇద్దరి పెళ్లికి ఏర్పాట్లు చేయనున్నాం. దయచేసి మీరు కోటకు వచ్చి, మా ఆతిథ్యం స్వీకరించండి” అంటూ గౌరవ లాంఛనాలతో తీసుకెళ్లి, భద్రగజాన్ని అధిరోహింప చేశారు. శంబరుడు ఆ సంతోషంలో తాను పారిపోవాలని అంతకుముందే నిశ్చయించుకున్న మాటే మరిచిపోయాడు.ఇది ఇలా ఉండగా..పురందరపురానికి క్రోసెడు దూరంలో ఒక బెస్తవారి పల్లె ఉంది. వారికి తరచుగా రాత్రిపూట రాజభటులు చూడకుండా దొంగచాటుగా కోట కందకంలో చేపలు పట్టడం అలవాటు. ఒకనాటి రాత్రి అలాగే వలలు వేసి ఉంచారు. అదృష్టంకొద్దీ కుచుమారుడు వారికి చిక్కాడు. అప్పటికింకా అతనిలో ప్రాణం ఉంది. వారు అతణ్ని తమ పల్లెకు తీసుకుపోయి, తమ శక్తికి మించినదైనా ఎంతో ఖర్చుపెట్టి వైద్యం చేయించారు. నెత్తిమీద బలంగా దెబ్బ తగిలినందువల్ల నాలుగురోజుల పాటు కుచుమారునికి స్పృహ రాలేదు. వచ్చిన తరువాత కూడా తానెవరో ఏమిటో.. ఎక్కణ్నుంచి వచ్చాడో గుర్తించ లేకపోయాడు.దాదాపు నెలరోజులకు గానీ కుచుమారునికి పూర్తిగా ఒంట్లో ఓపిక చేకూరలేదు. ఆరోగ్యం కుదుటపడిన తరువాత అతనికి క్రమంగా పూర్వస్మృతి కలిగింది. కానీ, ఆ పల్లెవారితో ఆ సంగతులు చెప్పలేదు. కానీ ఎంతకాలం వారికి భారంగా ఉండగలడు?!అందుకని ఆ పల్లెవారితోపాటే తానూ పనిచేయడం మొదలుపెట్టాడు. త్వరలోనే అతని తెలివితేటలకు ఓడలు నడుపుకొనే వారివద్ద ఉద్యోగం దొరికింది. అది గొప్ప రేవు. వేలకొద్దీ బాటసారులు నిత్యమూ ఆ రేవుదాటి వెళ్తుంటారు. బాటసారుల నుంచి ఓడ రుసుము స్వీకరించి, అలా సేకరించిన సొమ్ముకు పద్దులు రాయడం కుచుమారుని బాధ్యత.అలా ఉండగా ఒకనాడు.. జయపురాన్ని ఏలే గోనర్దీయుడనే మహారాజు తన సైన్యంతో సహా ఇక్కడికి వస్తున్నాడని, మన రేవు దాటి పురందరపురానికి వెళ్తాడని.. వారికి కావాల్సిన నావలను సిద్ధపరిచి ఉంచాలని కుచుమారునికి సందేశం అందింది. గుర్రాలు వంటివాటిని ఎక్కించడానికి.. మనుషులు కూర్చోవడానికి వేర్వేరుగా నావలను సిద్ధపరిచాడు కుచుమారుడు. ఆ మహారాజూ వచ్చాడు. అతని అధికారులు కుచుమారుడు చేసిన ఏర్పాట్లకు సంతోషించారు.“రండి.. మా మహారాజుగారి దగ్గరికి వెళ్లి, తదుపరి ఉత్తర్వులు తీసుకుందాం” అన్నారు వారు.గోనర్దీయుడు, కుచుమారుడు, దత్తకుడు, గోణికాపుత్రుడు వీరంతా కాశీలో ఒకే గురువు వద్ద విద్యాభ్యాసం చేసినవారు. ప్రాణమిత్రులు. గోనర్దీయుడు మొదట కుచుమారుణ్ని గుర్తుపట్టలేకపోయాడు. కానీ అతను నమస్కరించక..